క్లుప్తంగా

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

బోట్‌క్లబ్: నగరంలోని పేర్రాజుపేటలో ఉన్న ఎస్వీ సాయిబాబా గురుస్వామి పీఠంలో సోమవారం అయ్యప్పస్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి ఆవు పాలు, ఆవు పెరుగు, కొబ్బరి నీరు, పాలు, పంచదార, విభూది, తేనె, చెరకు రసం, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి వారికి సహస్రనామ పూజ జరిగింది. అనంతరం స్వామి వారికి నూతన వస్త్రాలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. స్వామి వారిని వివిధ రకాల పుష్పలతో అందంగా అలంకరించారు. అయ్యప్పస్వామి శరణుఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు ఈశ్వర్, వీరభద్రరావు, సతీష్ పాల్గొన్నారు.

ఏపీఎస్పీలో ఆయుధాల తనిఖీ



ఆయుధాలను తనిఖీ చేస్తున్న ఏపీఎస్పీ కమాండెంట్ దీపిక

కాకినాడ రూరల్: వార్షిక తనిఖీల్లో భాగంగా ఏపీఎస్పీలో కంపెనీ కార్యాలయాన్ని కమాండెంట్ ఎం.దీపిక సోమవారం సందర్శించారు. హెడ్ క్వార్టర్ కంపెనీ కార్యాలయంలో రికార్డులను, వాటి ఆధారంగా ఆయుధాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అడిషనల్ కమాండెంట్ దేవానందరావు, అసిస్టెంట్ కమాండెంట్లు మురళీకుమార్, మోహనరావు, చంద్రశేఖర్, మన్మధరావు, ఆర్ఐలు తదితరులు ఆయుధాల వివరాలను కమాండెంట్‌కు తెలియజేశారు. అంతకు ముందు కమాండెంట్ దీపిక దర్బార్ పరేడ్ నిర్వహించి, బెటాలియన్ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కేంద్రీయ విద్యాలయలో నేడు వార్షిక క్రీడోత్సవం

కాకినాడ రూరల్: మండలంలోని పి.వెంకటాపురం గ్రామంలో పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయలో మంగళవారం వార్షిక క్రీడోత్సవం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ శేఖర్ తెలిపారు. కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని, స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. విద్యార్థులకు ట్రాక్ ఈవెంట్స్, డంబుల్ త్రో, విద్యార్థుల పేరెంట్స్, టీచర్స్‌కు గేమ్స్ నిర్వహిస్తామని వివరించారు. క్రీడోత్సవంలో భాగంగా విద్యార్థులు దాండియా, పలు నృత్యాల్లో పాల్గొంటారన్నారు.

13న హనుమద్వ్రతం

బోట్‌క్లబ్: నగరంలోని మెయిన్ రోడ్డులో ఉన్న సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 13న హనుమద్వ్రతం సందర్భంగా, ఆలయంలో స్వయంగా వెలిసిన ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈఓ యర్రా వేంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30కి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం అనంతరం నాగవల్లీ దళయుక్త గంగ సిందూరంతో విశేషార్చన, వడమాలకైంకర్యం జరుగుతాయని వివరించారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

కాకినాడ రూరల్: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై సర్పవరం పోలీసులు 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అనంతరం వాహనదారులను రెండో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.నరసింహారావు ఎదుట హాజరుపర్చినట్టు సీఐ పెద్దిరాజు తెలిపారు. నిందితుల్లో నలుగురుకి రెండు రోజుల చొప్పున జైలు, మరో నలుగురికి రూ.పది వేల చొప్పున జరిమానాను మేజిస్ట్రేట్ విధించారన్నారు.

సినిమాలు



ఆనంద్ సినిమాస్	పుష్ప–2, అమరన్
దేవీ స్క్రీన్స్	పుష్ప–2, మెకానిక్ రాకీ
పద్మప్రియ	పుష్ప–2
శ్రీప్రియ	పుష్ప–2
సీఅండ్‌సీ–1	పుష్ప–2
సీఅండ్‌సీ–2	పుష్ప–2
సూర్య	పుష్ప–2
సూర్య–2	పుష్ప–2
లక్ష్మి	పుష్ప–2
సత్యగౌరి	పుష్ప–2
తిరుమల	పుష్ప–2

దవాఖానాకు మాయరోగం

- శిథిలమైన కరప పీహెచ్‌సీ క్వార్టర్లు
- అందని అత్యవసర వైద్య సేవలు
- పట్టించుకోని అధికారులు



కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిథిలమైన వైద్య సిబ్బంది క్వార్టర్లు



కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కరప: మండల కేంద్రమైన కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని క్వార్టర్లు శిథిలమయ్యాయి. దీంతో పీహెచ్‌సీ సిబ్బంది స్థానికంగా నివాసం ఉండకపోవడంతో అత్యవసర వైద్య సేవలు అందడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పనితీరుపై ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఒకప్పుడు ఎంతో ఆదర్శంగా ఉండే కరప పీహెచ్‌సీలో వైద్య సేవలు ఇప్పుడు అంతంతమాత్రంగా ఉంటున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యులు, అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నా.. వారు స్థానికంగా నివాసం ఉండటానికి క్వార్టర్లు లేకపోవడంతో, జిల్లా కేంద్రం కాకినాడ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. క్వార్టర్లు ఉండి ఉంటే ఇక్కడే నివాసం ఉండేవాళ్లమని సిబ్బంది అంటున్నారు.

కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది ఉంటారు. వైద్యులు, సిబ్బంది ఉండటానికి పీహెచ్‌సీ ఆవరణలోనే క్వార్టర్లు ఉండేవి. క్వార్టర్లన్నీ కూడా శిథిలం కావడంతో స్థానికంగా ఎవరూ నివాసం ఉండటం లేదు. దీంతో రాత్రి సమయంలో వైద్య సేవలు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు, పెదపూడి మండలంలోని శహపురం, కాండ్రేగుల తదితర గ్రామాల నుంచి నిత్యం 150 మంది వరకు రోగులు వస్తుంటారు. పగలు వైద్య సేవలు సక్రమంగానే అందుతున్నా, రాత్రి సమయంలో పాముకాటు, పురిటి నొప్పుల కేసులు వస్తే వీరికి ఇబ్బందికరంగా ఉంటోంది. అత్యవసర వైద్య సేవలకు కాకినాడ వెళ్లాల్సి వస్తోందని ప్రజలు అంటున్నారు.

క్వార్టర్లను పునర్నిర్మించాలి

కరపలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యులు, సిబ్బంది నివాసం ఉండేందుకు క్వార్టర్లు ఉండేవి. అందరూ స్థానికంగా అందుబాటులో ఉన్నప్పుడు ప్రజలకు వైద్యసేవలు సక్రమంగా అందేవి. ఏ సమయంలో గర్భిణులు వచ్చినా, కుక్క, పాము కాటు బాధితులు వచ్చినా వైద్య సేవలు సకాలంలో అందించేవారు. పీహెచ్‌సీలోని క్వార్టర్లు శిథిలమై చాలా కాలమవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో పీహెచ్‌సీ సిబ్బంది స్థానికంగా లేకపోవడంతో సాయంత్రం 6 గంటల తర్వాత అత్యవసరంగా వచ్చేవారికి వైద్యం అందడం లేదని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. పీహెచ్‌సీకి కొత్త భవనం నిర్మించారే కానీ, క్వార్టర్ల గురించి పట్టించుకోలేదని గ్రామస్తులు అంటున్నారు. పాలకులు, అధికారులు స్పందించి కరప పీహెచ్‌సీని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయించి, వైద్యులు, సిబ్బంది నివాసం ఉండేలా, నిత్యం వైద్యసేవలందేలా క్వార్టర్లను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

అత్యవసర సేవలందడం లేదు



కరప పీహెచ్‌సీలోని వైద్యులు, సిబ్బంది నివాసం ఉండే క్వార్టర్లు శిథిలమైనా ఎవరూ పట్టించుకోవడం లేదు. వైద్య సిబ్బంది స్థానికంగా లేకపోవడంతో రాత్రి సమయాల్లో అత్యవసర వైద్య సేవలు అందడం లేదు.. ముఖ్యంగా రాత్రి సమయంలో పురిటినొప్పులు వచ్చినా, సాయంత్రం తర్వాత పొలాల్లో విషసర్పాలు కరచినా వైద్యం కోసం కాకినాడకు వెళ్లాలంటే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటోంది. ప్రజల ఇబ్బందులను గమనించి పీహెచ్‌సీ క్వార్టర్లను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి.

– పెంకే సత్తిబాబు, కరప

24 గంటలూ వైద్యం అందాలి



కరప, పరిసర మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి వైద్యం కోసం అధిక సంఖ్యలో రోగులు వస్తుంటారు. ఎమర్జెన్సీ వైద్య సేవలు అందడం లేదు. ముఖ్యంగా సాయంత్రం తర్వాత వైద్య సేవలు అందడం లేదు. అధికారులు స్పందించి పీహెచ్‌సీ క్వార్టర్లను పునర్నిర్మించి, 24 గంటలూ వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలి.

– గొర్రెల శ్రీనివాస్, కరప

భగవద్గీత కంఠస్థ పోటీలకు విశేష స్పందన



పోటీ విజేతలకు బహుమతులు అందిస్తున్న సభ్యులు

బోట్‌క్లబ్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సామా పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలకు విశేష స్పందన లభించింది. సంస్థ జిల్లా అధ్యక్షుడు ఆర్ రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ, భగవద్గీతలోని 11వ అధ్యాయం విశ్వరూప సందర్శన యోగంపై ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 200 మంది ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. భగవద్గీత ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ప్రఖండ పోటీల్లో విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 15న స్థానిక రామకృష్ణా పబ్లిక్‌స్కూల్ జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ప్రస్తుత పోటీలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. సంస్థ సభ్యులు ఉదయ భానోజీరావు, శ్రీకృష్ణవాణి, అన్నపూర్ణయ్య శర్మ పాల్గొన్నారు.

భయంభయంగా వాకింగ్..!



బోట్‌క్లబ్ పార్కులో వాకర్ల వెనుకాల వెళుతున్న కుక్క

కుక్కలతో వాకర్ల అవస్థలు

బోట్‌క్లబ్: బోట్‌క్లబ్ పార్కులో ఉదయం, సాయంత్రం 900 మందికి పైగా వాకింగ్ వస్తుంటారు. ప్రస్తుతం వాకింగ్ రావాలంటే కుక్కల బెడద ఎక్కువైంది. వాకింగ్ ట్రాక్ పొడవునా పదికి పైగా కుక్కలు ఉండడంతో వాకర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా కుక్కలు ఎక్కడ కరుస్తాయని మహిళలు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. పార్కులో సెక్యూరిటీ సిబ్బంది, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉన్నా కుక్కలు గుంపులు గుంపులుగా బోట్‌క్లబ్ పార్కులోకి ఎలా వస్తున్నాయని వాకర్లు వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి పార్కులోకి కుక్కలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పని ఒత్తిడితో వీఆర్‌ఓకు గుండెపోటు



కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీఆర్‌ఓ శ్రీనివాసరావు

కరప: విధి నిర్వహణలో రెండు నెలలుగా వివిధ రకాల పనుల ఒత్తిడి పెరగడంతో ఎప్పుడు ఏ అధికారికి ఎలా సమాధానం చెప్పాలో తెలియని పరిస్థితిలో ఓ వీఆర్‌ఓ గుండెపోటుతో ఆసుపత్రి పాలయ్యారు. వివరాలివీ.. కాకినాడ జిల్లా కరప మండలం కొరిపల్లి వీఆర్‌ఓగా పని చేస్తున్న పీవీవీ శ్రీనివాసరావు రోజువారీ పనులు ముగించుకుని శనివారం రాత్రి నిద్ర పోయారు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో గుండెలో నొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. ఆయనకు గుండెపోటు వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. సోమవారం యాంజియోగ్రామ్ పరీక్ష చేశారు. స్టెంట్‌లు ఎన్ని వేయాలనే అంశాన్ని వైద్యులు నిర్ధారించాల్సి ఉంటుందని చెప్పారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, సహచర వీఆర్‌ఓలు మేడిశెట్టి కిశోర్, డి.భరణికుమార్ ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసరావును పలకరించి, ధైర్యం చెప్పారు.

పనిభారం పెరగడంతోనే..

వీఆర్‌ఓలు చేయాల్సిన విధులతో పాటు అన్ని శాఖల పనులు చెబుతూండటంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని గుండెపోటుకు గురైన వీఆర్‌ఓ శ్రీనివాసరావు తెలిపారు. గత నెలలో రీ సర్వే గ్రామసభల్లో దరఖాస్తు లు తీసుకోవడం, తర్వాత సర్వేయర్లతో పాటు క్షేత్ర స్థాయిలో సర్వే చేసి, 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలనడం, సాధారణ ఎన్నికల బీఎల్‌ఓ విధులు, టీచర్ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు, స్పెషల్ క్యాంపెయిన్ పేరిట ప్రతి శని, ఆదివారాల్లో ఓటర్ల నుంచి దరఖాస్తులు తీసుకోవడం వంటి అనేక పనులు చేస్తున్నామని వివరించారు. వీటితో పాటు ధాన్యం కొనుగోలులో భాగంగా రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ ఆఫీసర్ డ్యూటీ నిర్వహించాల్సి వస్తోందని. ఇంకా నీటిసంఘాల ఎన్నికలకు టెరిటోరియల్ నియోజకవర్గాల (టీసీల) వారీగా సర్వే నంబర్ల ఆధారంగా రైతులను గుర్తించి, ఓటర్ల నివేదిక రూపొందించడం, ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కూడా చేయాల్సి వస్తోందని, పంచాయతీలకు వచ్చే ఫిర్యాదుల పరిష్కారం బాధ్యత కూడా తమపైనే వేస్తున్నారని చెప్పారు. తక్కువ సమయంలోనే ఇన్ని పనులు చేయాలనడంతో ఒత్తిడి పెరుగుతోందని పలువురు వీఆర్‌ఓలు తెలిపారు. ఇవి కాకుండా జనన, మరణ, ఫ్యామిలీ సర్టిఫికెట్లు, శవ పంచనామా వంటి రోజువారీ విధులు చేయాల్సి ఉంటోందన్నారు. తమకు సంబంధం లేని పనులతో ఊపిరి సలపడం లేదని, సకాలంలో పని పూర్తి చేయకపోతే పై అధికారులతో మాట పడాల్సి వస్తోందని వీఆర్‌ఓ శ్రీనివాస రావు వాపోయారు. ఇవి చాలవన్నట్టు మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు కూడా జరగనున్నాయని, వీటితో ఒత్తిడికి గురవుతున్నామని చెప్పారు.

పండూరులో నిబంధనలకు పాతర..!

- సచివాలయంలో కూటమి నేతల భేటీ
- నీటి సంఘాల ఎన్నికలపై చర్చ



పండూరు సచివాలయం వద్ద కూటమి నేతల ద్విచక్ర వాహనాలు

కాకినాడ రూరల్: జిల్లాలో టీచర్ ఎమ్మెల్సీ కోడ్ ఇంకా అమలులో ఉంది. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ సమావేశాలు పెట్టరాదు. వీటిని పట్టించుకోని కూటమి పార్టీల నేతలు కాకినాడ రూరల్ పండూరు గ్రామంలో నిబంధనలకు పాతర వేశారు. గ్రామంలో సచివాలయ భవనంలో సోమవారం రాత్రి నీటి సంఘాల డైరెక్టర్ల ఎన్నికకు సంబంధించి సమావేశమయ్యారు. ప్రైవేట్ ప్రాంతంలో జరగాల్సిన సమావేశానికి ప్రభుత్వ కార్యాలయమైన గ్రామ సచివాలయ భవనం వేదికగా మారడం విమర్శలకు తావిచ్చింది. గ్రామ సచివాలయ భవనంలో జనసేన, టీడీపీ నేతలు రాజకీయ సమావేశం నిర్వహించుకునేందుకు రాత్రి పూట సచివాలయ తాళాలు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ నందిపాటి వెంకట శ్రీనివాస్ చెప్పారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

అలయన్స్ సేవలు విస్తరించాలి



సత్కార కార్యక్రమంలో క్లబ్ పూర్వ గవర్నర్లు

బాలాజీచెరువు: గ్రామ స్థాయిలో అలయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలని క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు బాలచంద్రన్ అన్నారు. సోమవారం స్థానిక ఒక హోటల్‌లో దక్షిణ భారత అలయన్స్ క్లబ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అలయన్స్ క్లబ్ జీవిత కాలపు సభ్యత్వాలు పెంచాలని కోరారు. అలయన్స్ శిక్షణ సంస్థ చైర్మన్ అల్లై కల్లాజగరు, సుమతి నాలుగేళ్ల కాలంలో 500 జీవితకాల సభ్యత్వాలు చేయడాన్ని అభినందించారు. అనంతరం 2025–26కు అలయన్స్ కౌన్సెల్ చైర్మన్‌గా అల్లై సర్వానన్, వైస్ చైర్మన్ అంజయ్యను ప్రతిపాదించారు. అనంతరం క్లబ్ పూర్వ గవర్నర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చప్పిడి వేంకటేశ్వరరావు, కొడూరి రంగారావు, శాస్త్రి, రాజేశ్వరరావు, శిరీష, గోవిందరాజులు, శివకుమార్ పాల్గొన్నారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	దేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష్ణ	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్రెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరు రైళ్లు

ట్రైన్ నం.	స్టేషన్	గమ్య స్థానం	వెళ్లే సమయం	వచ్చే సమయం
17258	కాకినాడ పోర్టు	విజయవాడ (డైలీ మెము)	04.20	23.03
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్నం (డైలీ మెము)	04.45	21.28
12755	కాకినాడ పోర్టు	భావనగర్ (భావనగర్)గురు	05.50	16.48
17206	కాకినాడ పోర్టు	సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని	06.10	18.55
17221	కాకినాడ పోర్టు	లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని	09.10	13.43
17655	కాకినాడ పోర్టు	పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు	14.40	09.10
17644	కాకినాడ టౌన్	చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని	14.40	09.10
17250	కాకినాడ టౌన్	తిరుపతి డైలీ	15.15	11.45
17210	కాకినాడ టౌన్	బెంగళూరు (శేషాద్రి) డైలీ	17.25	06.45
12737	కాకినాడ పోర్టు	లింగంపల్లి (గౌతమి) డైలీ	19.20	06.58
07445	కాకినాడ టౌన్	లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర	20.10	07.10

జీజీహెచ్‌లో డీఎంఈ పర్యటన

కాకినాడ క్రైం: కాకినాడ జీజీహెచ్‌ను డీఎంఈ, ఎన్‌టీఎల్ హెల్త్ యూనివర్సిటీ వీసీ, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం సోమవారం పర్యటించారు. గతంలో జూమ్ సమావేశంలో ఆదేశించినట్లు ఒక రోజు రెండు మెడికల్ యూనిట్లు సేవలందిస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్నారు. క్యాజువాలిటీని సందర్శించి, రోగులను వార్డులకు తరలించే విషయంలో జాప్యం ఉండకూడదని సూచించారు. టీవోటీని సందర్శించిన ఆయన సర్జరీ సంఖ్యకు అనుగుణంగా వైద్యుల విధుల కేటాయింపులు జరగాలన్నారు. ఆయన వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి సహా ఆస్పత్రి అధికారులు ఉన్నారు.

13 నుంచి రెవెన్యూ సదస్సులు

కాకినాడ రూరల్: గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించాలనే ప్రాథమిక లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు కాకినాడ రూరల్ మండలంలో ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తహసీల్దార్ కుమారి తెలిపారు. రెండు బృందాల ద్వారా 13 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే సదస్సుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన 49 రకాల సర్వీసులు యూజరు చార్జీల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. సదస్సులను సద్వినియోగం చేసుకుని, సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సదస్సుల షెడ్యూల్ ఇలా..

ఈ నెల 13న నేమాం గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 17న పండూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, 18న తిమ్మాపురం. 19న ఉదయం తమ్మవరం, మధ్యాహ్నం పెనుమర్తి, 20న ఉదయం చీడిగ, మధ్యాహ్నం గంగనాపల్లి, 21న ఉదయం రేపూరు,. మధ్యాహ్నం కొవ్వాడ గ్రామం, 24న ఉదయం కొవ్వూరు, మధ్యాహ్నం తూరంగి, 26న ఉదయం సర్పవరం, మధ్యాహ్నం సూర్యారావుపేట, 27న ఉదయం రమణయ్యపేట, మధ్యాహ్నం వాకలపూడి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయి. టీమ్–1 తహసీల్దార్ కుమారి, టీమ్–2 డిప్యూటీ తహసీల్దార్ కల్యాణ్ చక్రవర్తి నేతృత్వంలో సదస్సులు జరగనున్నాయి.

కాకినాడ పోర్టులో మాఫియాపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలి

బోట్‌క్లబ్: కాకినాడ పోర్టులో జరుగుతున్న అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాకినాడ పోర్టులో ఉన్నతాధికారులు, మిల్లర్లు, ఎక్స్‌పోర్టర్లు గుట్టుగా కొనసాగిస్తున్న అక్రమాలు బయటపడాలంటే సిట్, సీఐడీ విచారణ సరిపోదన్నారు. రేషన్‌బియ్యం ఎగుమతులు జరుగుతున్నట్లు వస్తున్న వాస్తవాలు బయటకు రావాలంటే వీలైనంత త్వరగా విచారణ చేపట్టి, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. కాకినాడ పోర్టు పరువు ప్రతిష్టలు దెబ్బతినకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ–1	8008293994
ఎంఈఓ–2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఎం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజీశాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ	9290145126
డివిజన్ ఇన్‌స్పెక్టర్	
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018